కలియుగం అయ్యో కలియుగం

కలియుగం కలియుగం కలుషాలకు ఇది నిలయం అసలైన భక్తులకు అడుగడుగున సంకటం ॥2॥

హరే రామ హరే రామ రామ రామ హరే హరే క్రిష్ణ  హరే క్రిష్ణ హరే క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణ హరే హరే

ఆ.. కూడు గుడ్డ లేని వాళ్ళు అవుతారా భక్తులు అవుతారా భక్తులు..

కోవెలలో దేవుడెలా ఉంటాడు పస్తులు అరె ఉంటాడు పస్తులు

ఉన్నవాళ్లు ఇవ్వాలి కానుకలు ఇవ్వాలి కానుకలు

ఊరికి ఉపకారము చేయాలి ఉత్తములు నా లాంటి ఉత్తములు

ఓహొూహొూ కలియుగం కలియుగం కలుషాలకు ఇది నిలయం అసలైన భక్తులకు అడుగడుగున సంకటం

హరే రామ హరే రామ రామ రామ హరే హరే క్రిష్ణ  హరే క్రిష్ణ హరే క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణ హరే హరే

ఆ.. కాంతా కనకాలే కదా పాపాలకు మూలము నీ పాపాలకు మూలము

ఆ రెండు మాకు వదిలి చేసుకోండి పుణ్యము అహ చేసుకోండి పుణ్యము

శివుడు మింగె హాలాహలము జగతి కోసము మీరిచ్చేదంతా మింగుతాము మీ కోసము

క్రిందనున్న వారినంత పైకి తెచ్చి కిటుకు తెచ్చి చిటికలో చూపుతాము స్వర్గము చూపుతాము స్వర్గము

కలియుగం కలియుగం కలుషాలకు ఇది నిలయం అసలైన భక్తులకు అడుగడుగున సంకటం

హరే రామ హరే రామ రామ రామ హరే హరే క్రిష్ణ  హరే క్రిష్ణ హరే క్రిష్ణ క్రిష్ణ క్రిష్ణ హరే హరే

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy